# పాదగయ వద్ద ట్రా ఫికర్

## - సోమవారం, మహాలయ పక్షంతో పెరిగిన రద్దీ



**పిఠాపురం, ఆంధ్రప్రభ :** మహాలయ పక్షం, సోమవారం కావడంతో పిఠాపురం పాదగయ క్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ఆలయం ఎదుట రహదారిపై తరచూ ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఆలయానికి తెల్లవారు జాము నుంచీ భక్తులు తరలి వచ్చారు. భారీ స్థాయిలో వాహనాలు సైతం పార్కింగ్ చేశారు. ఆలయం ముందు రోడ్డు మీదుగానే సామర్లకోట, కాకినాడ ప్రయాణికులు సైతం వెళ్లడంతో ట్రాఫిక్ పెరిగింది. యాత్రికుల కోసం వేచి వుండే ఆటోలు సైతం ఆలయం ముందే నిలిచిపోవడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఒకటీ రెండు సార్లు కాదు, గంటలో మూడు నాలుగు మార్లు ట్రాఫిక్ జామ్ అవుతుండటంతో యాత్రికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఆలయం వద్దే పోలీసు పోస్ట్ వున్నా ఫలితం లేకపోయింది. మహిళలు, వృద్ధులు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారు. దేవస్థానం ఏర్పాటు చేసిన ప్రయివేటు సెక్యూరిటీ గార్డు వున్నా గోపురానికే పరిమితం అయ్యాడు. పదుల సంఖ్యలో వాహనాలు నిలిచిపోవడంతో భక్తుల్లో అసహనం కనిపించింది. కనీసం సోమవారాలు అయినా ఆలయం వద్ద ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.పోలీసు పోస్టు కేవలం వీఐపీల దర్శనాలకే గాక, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సైతం ఉపయోగపడేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

**భారీగా పిండ ప్రదానాలు :** మహాలయ పక్షం నేపథ్యంలో సోమవారం సైతం భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ ప్రాంగణంతో పాటూ పుష్కరిణి చుట్టూ టెంట్లు వేసి పిండ ప్రదానాలకు ఏర్పాట్లు చేశారు. వందల సంఖ్యలో భక్తులు ఒకేమారు పిండ ప్రదానాలు చేశారు. దానాలు ఇచ్చారు. భక్తులకు సౌకర్యాలను ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



**కరప, ఆంధ్రప్రభ :** మండలంలో పనిచేస్తూ జిల్లా,మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డులు స్వీకరించిన 9 మంది ఉపాధ్యాయులకు సత్కారం చేశారు.కరప మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వారిని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ సోమవారం సత్కరించారు. విద్య ద్వారా సమాజంలో మార్పు వస్తుందని, అలాంటి విద్యను అందించే ఉపాధ్యాయులు నిజమైన దేవుళ్ళు అన్నారు. మండలంలో జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వీరు సమాజానికి మార్గ నిర్దేశకులని కొనియాడారు. ఎంఈవోలు కె బి కృష్ణవేణి, పి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ గురుపూజోత్సవానికి మండలంలోని ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

# యోగా పోటీల్లో మాధవపట్టణం ప్రతిభ



**పిఠాపురం, ఆంధ్రప్రభ :** పిఠాపురం అంబేద్కర్ భవన్ లో జిల్లా యోగా అసోసియేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో కాకినాడ మాధవపట్టణం యోగా విద్యార్థులు విశేష ప్రతిభ చూపారు. పోటీల్లో ఒక గోల్డ్ మెడల్, రెండు సిల్వర్ మెడల్స్, రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. యోగా పోటీలను ఆదివారం నిర్వహించారు. యోగ గురువు వాసంశెట్టి వీరబాబు గోల్డ్ మెడల్, రాయుడు లక్ష్మి సిల్వర్ మెడల్, అనుసూరి లోవకుమారి సిల్వర్ మెడల్, బొందల భవాని బ్రాంజ్ మెడల్, వల్లూరి బాబు వీరాంజనేయులు బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరు సెప్టెంబర్ 25,26 తేదీలలో విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో జిల్లా తరుపున పాల్గొంటారు. విజేతలను సానా సతీష్ బాబు పౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్. మాధవపట్నం టీడీపీ నాయకులు పెంకే వెంకటేష్ బాబు, మేడిశెట్టి నాని ప్రసాద్, పిల్లి కళ్యాణ్, రాయుడు సూరిబాబు, పెంకే శివరామకృష్ణ, విత్తనాల వెంకటరమణ తదితరులు అభినందించారు.





# హౌసింగ్ బోర్డ్ కార్యాలయంలో ఘనంగా ఇంజనీర్స్ డే

## ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

**కాకినాడ,ఆంధ్రప్రభ :** ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతి సందర్భంగా ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కాకినాడ జిల్లా కార్యాలయంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్,ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్‌వివి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.శ్రీనివాస్ అధ్యక్షతన ఇంజనీర్స్ డే వేడుకలు-2025 ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా హాజరయ్యారు. ప్రముఖ ఇంజినీర్ బాదం సుందరరావుని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది మరియు రిటైర్డ్ ఉద్యోగులు సుమారు 50 మంది రక్తదానం చేసారు. అనంతరం కరప మండలం నడకుదురు గ్రామంలో ఉన్న జనావళి వృద్ధాశ్రమంలో వంట సామాగ్రి, దుప్పట్లు, నిత్యవసర వస్తువులు వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న వారితోపాటు, పలువురు హౌసింగ్ బోర్డ్ ఇంజనీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సురేష్ బాబు, రిటైర్డ్ పిడి సుధాకర్ పట్నాయక్, రిటైర్డ్ ఇ.ఇ కె.వి.ఆర్. గుప్తా, డి.ఇ. సత్యన్నారాయణ రెడ్డి, ఏ.ఇ. సోమిరెడ్డి, పలువురు డి.ఇలు, ఏ.ఇ లు,వర్క్ ఇన్స్పెక్టర్లు డి.ఇ.ఓలు, కార్యాలయ సిబ్బంది మరియు రిటైర్డ్ హౌసింగ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు జె.డి.పవన్, సూరిబాబు, దాసు, సత్తిబాబు, అనిల్, జె.ఎన్.ఆర్. వెంకన్న, రఘు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో 1349 పోస్టులు భర్తీ

మొదటి పేజీ తరువాయి..

ఇందులో గవర్నమెంట్, మునిసిపల్, మునిసిపల్ కార్పొరేషన్ మేనేజ్మెంట్‌లకు 1241 పోస్టుల నోటిఫై చేయగా ఇందులో 1237 (621 పురుషులు, 616 మహిళలు) అభ్యర్థులు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే ట్రైబల్ వెల్ఫేర్ మేనేజ్మెంట్ 112 పోస్టులకు నోట్ ఫై చేయగా పురుషులు 33, మహిళలు 79 మంది ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఉద్యోగాల కోసం ఏపీ టీచర్స్ రిక్రూట్మెంట్ టెస్ట్ ఈ సంవత్సరం జూన్ ఆరో తేదీ నుండి జూలై మూడో తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 42,537 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. అభ్యర్థుల టెట్ స్కోర్ (20శాతం), డిఎస్సి స్కోర్ (80శాతం)లకు వేయిటేజీ ఇచ్చి, అన్నీ మేనేజ్మెంట్లు, అన్నీ కేటగిరీ పోస్టుల మెరిట్ జాబితాలు రూపొందించడం జరిగిందన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 50 మంది అభ్యర్థులకు ఒక బృందం చొప్పున సర్టిఫికేట్ల పరిశీలన బృందాలను ఏర్పాటు చేసి ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 13 తేదీ వరకు 6 రౌండ్ల లో ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించామన్నారు.

బ్లైండ్, హియరింగ్ ఇంపైర్డ్, అర్థో, మెంటల్ రిటార్డ్ విభాగాలకు



సంబంధించిన ధ్రువపత్రాలు పరిశీలనలో వైద్యాధికారుల బోర్డు ధృవీకరణ తీసుకోవడం జరిగిందన్నారు. ఎంపిక జాబితాలకు సంబంధించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎంపికైన అభ్యర్థుల జాబితాల నందు ఏమైనా అభ్యంతరాలు సందేహాలు ఉన్న ఎడల తగిన ఆధారాలతో జిల్లా విద్యాశాఖ కాకినాడ కార్యాలయంకు వచ్చి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే కార్యాలయంలో 7989750963, 7799698462 ఫోన్ నంబర్లలో సంప్రదించ వచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్ తెలిపారు.


**ICICI Bank** శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 40-1-127, 128 మరియు 129 ఆర్‌బిజి, 4వ అంతస్తు, మురళీ చాంబర్స్, ఎంజి రోడ్డు, విజయవాడ, 520010.

**బహిరంగ ప్రకటన - హామీగల ఆస్తి యొక్క అమ్మకం కొరకు టెండరు కం ఇ-వేలం**

**(రూల్ 8 (6) నకు నిబంధన చూడండి)**
**స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నకు నిబంధనతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్సుమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు గ్యారంటారు (లు)కు తెలియజేయునది ఏమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన / ఛార్జీ చేయబడిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినందున, దిగువ ఇచ్చిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే" పద్ధతిన విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత (లు)/ సహ రుణగ్రహీతలు / గ్యారంటార్ల పేరు / రుణ ఖాతా నెం. | ఏవేని తెలిసిన రుణభారాలతో హామీగల ఆస్తి(లు) యొక్క వివరాలు | చెల్లించవలసిన మొత్తం | రిజర్వు ధర / బయానా సొమ్ము ధరావతు | ఆస్తి పరిశీలన తేదీ మరియు సమయం | ఇ-వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) |
| 1. | శ్రీమతి రాళ్ళబండి భార్గవి (రుణగ్రహీత), శ్రీమతి రాళ్ళబండి మాణిక్య సుందరి (సహ రుణగ్రహీత) ఖాతా నెం. LBKKN00004218192 | సర్వే నెం.179 లో నెం. 90 కలిగిన ఓపెన్ ప్లాట్ మరియు ఎల్.పి.నెం.132/1989, విస్తీర్ణం 448.88 చ.గ.లు లేదా 375.32 చ.మీ.లు, రమణయ్యపేట గ్రామ పంచాయతీ, రమణయ్యపేట గ్రామం, సర్పవరం సబ్ రిజిస్ట్రార్, కాకినాడ రూరల్ జోన్, తూర్పు గోదావరి జిల్లా 1వ కాపీ 395.55 చ.గ.లు ప్లాట్ యొక్క సరిహద్దు వివరాలు: తూర్పు: 89.0 చ.అ.లు లేదా 27.12 మీ.లు, ప్లాట్ నెం. 89 యొక్క స్థలము, పడమర: 89.0 చ.అ.లు లేదా 27.12 మీ.లు, ప్లాట్ నెం.81 మరియు 82 యొక్క స్థలము, ఉత్తరం: 40.0 చ.అ.లు లేదా 12.19 మీ.లు, ప్లాట్ నెం.85 మరియు 86 యొక్క స్థలము, దక్షిణం: 40.0 చ.అ.లు లేదా 12.19 మీ.లు, ఇది 2వ కాపీ - 2వ కాపీ: 53.33 చ.గ.లు. ప్లాట్ యొక్క సరిహద్దు వివరాలు: తూర్పు: ఖాళీ, పడమర: 24.0 చ.అ.లు లేదా 7.31 మీటర్లు ప్లాట్ నెం.81 యొక్క స్థలము, ఉత్తరం: 40.0 చ.అ.లు లేదా 12.19 మీ.లు ఇది 1వ కాపీ, దక్షిణం: 46.0 చ.అ.లు లేదా 14.02 మీ.లు 33 అడుగుల వెడల్పు రోడ్డు. | రూ. 40,32,859.56/- (సెప్టెంబరు 02, 2025 నాటికి) | రూ. 48,50,000/- / రూ. 4,85,000/- | సెప్టెంబరు 26, 2025న ఉ.11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు | అక్టోబరు 06, 2025న ఉ.10.30 గం.ల నుండి ఉ.11.30 గం.ల వరకు |

మా వేలం ఏజన్సీ మెసర్స్ **నెక్స్‌జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ (https://disposalhub.com) పై ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. **అక్టోబరు 04, 2025న సా॥ 05.00 గం.ల లోపు** మొత్తం బాకీలతో పాటు తదుపరి వడ్డీని చెల్లించుటకు తనఖాదారులు/ నోటీసుదారుకు చివరి అవకాశం ఇవ్వబడుచున్నది. విఫలమైన ఎడల పై షెడ్యూలు ప్రకారం హామీగల ఆస్తి విక్రయించబడును.
ఆసక్తిగల బిడ్డరు (లు) **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 40-1-127, 128 మరియు 129 ఆర్‌బిజి, 4వ అంతస్తు, మురళీ చాంబర్స్, ఎంజి రోడ్డు, విజయవాడ-520010** వద్ద బయనా సొమ్ము ధరావతు (ఇఎండి), డిమాండ్ డ్రాఫ్ట్ (డి.డి.) (కాలం ఇ చూడండి)ను **అక్టోబరు 04, 2025న సా॥5.00 గం॥ల లోపు** సమర్పించవలెను మరియు దీని తరువాత ఇఎండి చెల్లింపు యొక్క రుజువు నిమిత్తం బ్యాంక్ స్వీకరణ డి.డి యొక్క స్కాన్ ఇమేజ్‌తో పాటు **అక్టోబరు 04, 2025న సా॥5.00గం॥ల లోపు** పైన పేర్కొనబడిన వెబ్‌సైట్ ద్వారా మాత్రమే వారి ఆఫర్లను సమర్పించవలసి ఉంటుంది. ఒక వేళ భావి బిడ్డర్ (లు) వెబ్‌సైట్ ద్వారా వారి ఆఫర్లను సమర్పించడంలో విఫలమైతే టెండరు డాక్యుమెంట్ల యొక్క సంతకం చేసిన కాపీని **అక్టోబరు 04, 2025న సా॥ 5.00 గం॥ల లోపు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 40-1-127, 128 మరియు 129 ఆర్‌బిజి, 4వ అంతస్తు, మురళీ చాంబర్స్, ఎంజి రోడ్డు, విజయవాడ-520010** వద్ద సమర్పించవలెను. బయానా సొమ్ము ధరావతు డి.డి/పిఒను **విజయవాడ** వద్ద చెల్లించబడేలా **"ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్"** వారి పేర జాతీయం చేయబడిన/ షెడ్యూల్ బ్యాంక్ నుండి తీయాలి.
తనిఖీ, వేలం యొక్క నియమనిబంధనలు లేదా టెండర్లు సమర్పించుటకు సంబంధించి ఏవేని తదుపరి వివరణల కొరకు దయచేసి **ఐసిఐసిఐ బ్యాంక్ ఉద్యోగి ఫోన్ నెం. 8008999536/9326713629** పై సంప్రదించగలరు.
మార్కెటింగ్ ఏజెన్సీలు **1. వాల్యూ ట్రస్ట్ కేపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, 2. కార్‌దేఖో** వారిని కూడా ఈ ఆస్తి అమ్మకం నిర్వహించుటకు ఏర్పాటు చేయడం జరిగిందని దయచేసి గమనించగలరు.
ఎలాంటి కారణం చూపకుండా ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించుటకు అధీకృత అధికారికి హక్కు కలదు.
అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు దయచేసి www.icicibank.com/n4p4s వద్ద దర్శించండి.

**తేది: సెప్టెంబరు 16, 2025**
**ప్రదేశం: కాకినాడ**

**సం/- అధీకృత అధికారి,**
**ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్**